నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శనివారం | జనవరి 20, 2024 | www.navatelangana.com

ఓటర్ నమోదు చేసుకోండి : తహసీల్దార్



నవతెలంగాణ- బాలానగర్

భారత ఎన్నికల సూచనల మేరకు ఈనెలజనవరి 1, 2024 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకున్న వారందరు ఓటర్ల జాబితాలో తప్పనిసరిగా తమ పేరును నమోదు చేసుకోవాలని బాలానగర్ తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 20,21వ తేదీలలో శనివారం, ఆదివారం న స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహించనున్నారు. తమ పరిధిలోని పోలింగ్ బూతులలో బిఎల్ఓలు ఓటర్ల జాబితాతో అందుబాటులో ఉంటారు. కావున యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు. మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలలో మిగిలిపోయిన హెూటల్ జాబితాలో పేరు నమోదు చేసుకోని వారు ఈ రెండు రోజుల్లో నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

ఫిర్యాదుల స్వీకరణ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ వేదికగా ప్రజల నుండి ఎమ్మెల్యే ఎశ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదులను స్వీకరించారు. శుక్రవారం జరిగిన ఈ వేదికలు నియోజకవర్గంలోని ప్రజలు ఉద్యోగులు వ్యక్తిగత సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తగు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంక నియోజక వర్గం లోని సమస్యలుంటే పరిష్కరిస్తామని చెప్పారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్



నవతెలంగాణ- హన్వాడ

రైతులు పురుగుల తమ పంటను పురుగుల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా యాజమాన్య పద్ధతులు పాటించి మంచి దిగుబడి పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులకు సూచించారు. శుక్రవారం ఇబ్రహీంబాద్ గ్రామంలో రైతు విజయసింహారెడ్డి వేరుశనగ పంటను పరిశీలించారు. వేరుశనగ పంటకు కత్తెర పురుగు లద్దపురుగు వస్తుందన్నారు. మంచి దిగుబడి సాధించవచ్చని అన్నారు. వేరుశనగ పంటకు జిప్సం వేసి నట్లయితే కాయ సైజు పెరిగి మంచి దిగుబడి వస్తుందన్నారు. ఎప్పటికప్పుడు పంటలను పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ ,విస్తరణ అధికారి రమేష్, టెక్నికల్ అధికారి రామకృష్ణ రైతులు రంగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ వినాశకర విధానాలను ప్రతిఘటిద్దాం

- ఆల్ ట్రేడ్ యూనియన్స్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాలను ప్రతిఘటిద్దామని పలు కార్మిక సంఘాల నాయకులు అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్ చేశారు. శుక్రవారం ఇండస్ట్రియల్ లోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసులో అల్ ట్రేడ్ యూనిఎన్స్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు.సెంట్రల్ ట్రేడ్ యూనియన్ సిఐటియు, బీఆర్‌టియూ ,(టిఆర్ఎస్)ఐఎన్‌టియుసి, ఏఐటీయూసీ , టిఎస్‌టియూసీ, నాయకులు కృష్ణ మోహన్, గంజి వెంకన్న, నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, రాజ్ కుమార్,ఎం రామ్మోహన్,ధన్వాడ రాములు, భవన నిర్మాణ కార్మిక సంఘం గోనెల రాములు, పరమటి రాజు, బాలయ్య తదితరులు హాజరైనారు.ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ వినాశకర కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. పదేళ్ల కాలంలో బిజెపి అనుసరించిన విధానాల వల్ల 50 శాతం నిరుద్యోగం పెరిగిందన్నారు. నిజ వేతనాలు 20శాతం పడిపోయాయని, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేశారని తెలిపారు. కార్పొరేట్ మతోన్మాద విధానాల వల్ల ప్రజల్లో కార్మికుల్లో అనైక్యత సృష్టించి మతోన్మాదాన్ని పెంచి ఓట్ల రూపంలో అధికారాన్ని చేజించు కుంటున్నరని తెలిపారు. బిజెపి దుర్మార్గకరమైన విధానాలను విడనాడాలని వారు కోరారు. రాజకీయాల్లో మతం, కులం, ప్రాంతము చివరకు దేవుని సైతం వాడుకొని ప్రజల్లో అనైక్యత విభజన సృష్టించి రాజ్యమేలుతున్నారని విమర్శించారు.ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక రైతు వ్యవసాయ కూలీలు అందరూ కలిసికట్టుగా బిజెపి దుష్టకర విధానాలకు చరమగీతం పలకాలన్నారు. అందులో భాగంగా ఈనెల 26న జిల్లా మండల కేంద్రాల్లో ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ల, బైక్ ర్యాలీలతో నిరసనలు తెలుపాలని గుర్తు చేశారు. 28న జిల్లా సదస్సు నిర్వహించాలని ,28 నుంచి ఒకటో తారీకు వరకు యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వాలన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో పెద్ద ఎత్తున ప్రజలను కార్మికులను రైతులను సమీకరించి గ్రూప్ మీటింగ్‌లు, జనరల్ బాడీలు ఇంటింటికి వెళ్లి కార్మిక, రైతాంగ కుటుంబాలను కలవాలన్నారు. మోడీ వినాశకర విధానాలను వివరించాలని, ఫిబ్రవరి 16న వేలాది మందిని సమీకరించి ప్రదర్శనలు సమ్మెలు హర్తల్ నిర్వహించాలని వారు కార్మికులకు ప్రజలకు రైతులకు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు విజ్ఞప్తి చేశారు . జిల్లాలో ఇసుక దొరకక భవన నిర్మాణ కార్మికులు పనులు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వము జిల్లా అధికారులు తక్షణమే ఇసుక సరఫరాకై చర్యలు చేపట్టాలని అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.

కార్మిక ,కర్షకుల ఐక్య దినం...

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రైతులు వ్యవసాయ కార్మికులు ఇతర శ్రామిక వర్గాల జీవనాధారంపై పాలకులు నిరంతరం దాడి చేస్తున్న నేపథ్యంలో జనవరి 19 2024 ను బలోపేతమైన సమైక్య పోరాటాల ప్రారంభ సూచికంగా ఆర్థిక కర్షకుల ఐక్య దినంగా జరపాలని సిఐటియు సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అన్నారు.శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు ప్రసంగించారు. రెండు 42 సంవత్సరాల క్రితం (1982 జనవరి 19న స్వతంత్ర భారత చరిత్రలో చైతన్యవంతమైన ఐక్య పోరాట రూపంలో సాధారణ సమ్మె జరిగిందని అన్నారు ఆ సమయంలో పట్టణ గ్రామీణ కార్మికులు కలిసి ఒకే వేదికపై జరిపిన ఒక రోజు సాధారణ సమ్మెను కార్మిక కర్షకులు సాధించిన గొప్ప విజయం గా భావించవచ్చని అన్నారు. జనవరి 19న సాధారణ సమ్మెకు పెద్ద ఎత్తున వచ్చిన ప్రజల స్పందనను దృష్టిలో పెట్టుకుని ఆనాడు బీటీ రణధీవే రైతులు వ్యవసాయ కార్మికుల అత్యవసర సమస్యలతో కార్మిక వర్గం తమ డిమాండ్లను జోడించడం ద్వారా పెట్టుబడిదారులు భూస్వాముల పాలనలో అతి నికృష్ట పరిస్థితులలో ఉంటున్న ప్రజల ను ఐక్యం చేయడానికి కార్మిక యూనియన్లు చొరవ తీసుకున్నాయి అని అన్నారు ఈ ఐక్యతను మరింత ముందుకు తీసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు సాధారణ సమ్మె సందర్భంలో ప్రభుత్వాలు తీసుకున్న అణచివేత దాడుల సందర్భంగా పదిమంది అమరులైనారు అది ప్రజల్లో కోపాలను రేకెత్తించింది కార్మికులు గ్రామీణ శ్రామికుల మధ్య ఐక్యత పటిష్టమైనందుకు దారితీసింది చనిపోయిన వారిలో పేద వ్యవసాయ కార్మికులు ఉన్నారని వీరంతా వీధుల్లోకి వచ్చి శ్రామిక వర్గంలో కలిసిపోయారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కురుమూర్తి ప్రసంగించారు. సిఐటియు జిల్లా కోశాధికారి బొల్లె చంద్రకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజు, ఆంజనేయులు, కుమ్మరి కృష్ణయ్య ,భగవంతు, అంజమ్మ అలివేల, తదితరులు పాల్గొన్నారు.



తగ్గిన రబీ సాగు

- 10 అతి తక్కువ సాగయింది ఇప్పుడే
- వేరుశనగ మక్కా సాగు సగమే
- నీళ్లు లేక సగానికి పడిపోయిన దిగుబడి
- రిజర్వాయర్ల పరిధిలోను ఇదే పరిస్థితి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2013 తర్వాత రవి సాగు గణనీయంగా పడిపోవడం ఇదే మొదటిసారి. ఖరీఫ్ లో ఈసారి సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదయింది. శ్రీశైలం గేట్లు తెరవలేదు. జూరాల నుండి పరిమితమైన వరదలు మాత్రమే వచ్చాయి. రబీలో క్రాఫ్ హాలిడే ప్రకటించారు. దీంతో జూరాల ఆయకట్టు రబీలో 70 వేల ఎకరాలు సాగయేది. ఇప్పుడు పదివేల ఎకరాలకు మించి సాగు కాలేదు. శ్రీశైలం నీటిమట్టం ఈసారి పూర్తిస్థాయికి చేరుకోలేదు. దీంతో ఏప్రిల్ వరకు కల్వకుర్తి లిఫ్టు ద్వారా నీళ్లు కాలువలకు వదిలేవారు. ఈసారి డిసెంబర్ రెండో వారంలోనే కాలువలకు నీటిని నిలిపేశారు. దీంతో ఉమ్మడి జిల్లాలో రబీ సాగు భారీగా పడిపోయింది. ప్రతి ఏటా ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వరి వేరుశెనగ మక్కా మిర్చి పంటలు సాగయ్యేవి. ఈసారి ఉమ్మడి జిల్లాలో వివిధ రకాల పంటలు మూడు లక్షలకు మించి సాగు కాలేదు. అయితే వర్షాలు లేకపోవడమే కాక కాలువలు మారకపోవడం వల్ల భూగర్భ జలాలు సైతం పడిపోయాయి. బోరు బావుల నుండి నీళ్లు రాక పంట పొలాలు ఎండు మొహం పట్టాయి. అందుకే ఫిబ్రవరి వరకు దిగుబడి రావాల్సిన పత్తి జనవరి మొదటి వారంలోనే ఎండిపోయాయి. 300 ఫీట్ల బోరుబావులు తవ్వినా నీళ్లు రావడం లేదు. ప్రతి ఏటా కంది పంట ఉమ్మడి జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా సాగయేది. నారాయణపేట వంటి ప్రాంతాలలో కంది పంటను భారీగా సాగు చేస్తారు. నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ వంటి జిల్లాల్లో కంది పంటను అంతర పంటగా మాత్రమే సాగు చేస్తారు. ఈసారి అంతర పంటకు నోచుకోకుండా భూములన్ని బీడు గా ఉన్నాయి.



పడిపోయిన ఆహార పంటల సాగు

ఉమ్మడి జిల్లాలో ఆహార పంటలు పప్పు దినుసులకు చెందిన సాగు పూర్తిగా పడిపోయింది. ముఖ్యంగా పప్పు దినుసుల సాగు గణనీయంగా పడిపోవడంతో ఈసారి పప్పుల ధరలు చుక్కలను తాకే అవకాశాలు ఉన్నాయి. పప్పు శనిగా కందులు పెసర్లు మినుములు సాగు సైతం పడిపోయింది. వేరుశనగ పొద్దు తిరుగుడు పంటల సైతం పడిపోయాయి. వరి ప్రధాన వంట సైతం పడిపోయింది. ఇప్పటికే బియ్యం ధరలు క్వింటాలు 7,000 చేరింది. ఈసారి దిగుబడి లేకపోవడంతో మరింత ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

2013 మొదలుకొని ఇప్పటిదాకా ఇంత తక్కువగా సాగు ఎప్పుడు జరగలేదు. వేరుశనగ మక్కా మిర్చి పంటల సాగు గణనీయంగా పడిపోయింది. నీళ్లు లేక బోరు బావులు ఎండి కాలువలు సాగక సాగు పై తీవ్ర ప్రభావం పడింది. జూరాల, కల్వకుర్తి, కోయిల్ సాగర్ ,వంటి రిజర్వాయర్ల పరిధిలో సైతం సాగు పడిపోయింది. సాధారణ సాగు కన్నా 50 శాతానికి తక్కువగా పడిపోవడం వల్ల ఈ ఏడాది పప్పు దినుసులు కొరత ఉండే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వమే ఆదుకోవాలి

సాగు బడి గిట్టుబాటు సాగు లేక రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక చోట్ల పం టలు ఎండిపోయాయి. నష్ట పరిహారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యల చేపట్టాలి.ముఖ్యంగా రబీలో సాగునీరు వదల కుండా రైతు లను నష్టాల పాలు చేసింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయ అధికారుల చేత సర్వే చేయించి పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

వర్ధన్ పర్వతాలు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

బీఆర్ఎస్ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదు

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కొల్లూరుపర్యటనలో టిఆర్ఎస్ పై విమర్శనాస్త్రాలు
- శ్రీ చింతల పూరి చిన్మయ స్వామి మఠం స్వాగత తోరణ ప్రారంభోత్సవం
- హాజరైన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్.



నవతెలంగాణ - బాలానగర్

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులపై విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండలం కొల్లూరు గ్రామంలో నిర్మించిన శ్రీ చింతల పూరి చిన్మయ స్వామి మఠం స్వాగత తోరణం ముఖ ద్వారాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. జిఎంఆర్ శ్రీశైల పీఠాధిపతి డాక్టర్ చెన్న సిద్ధిరామ పండితారాధ్య శివాచార్య, శ్రీశైలం దేవ స్థానం పూజారి గంతల నాగరాజు ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడి యాతో మాట్లాడారు.కాలేశ్వరం కడితే కృంగి పోయిందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేయలేదని అసలు రాష్ట్రానికి చెప్పుకోదగ్గ పని ఏం చేశారని? మంత్రి ప్రభాకర్ ప్రశ్నించారు. ఊరికే బీఆర్ఎస్ నాయకులు బట్టలు చింపుకోవద్దని పద్ధతిగా ఉండాలంటూ హితవు పలికారు. ప్రజల చేత తిరస్కరింపబడ్డాక కూడా బీఆర్ఎస్ నాయకులు అహంకారపూరితమైన మాటలు మాట్లాడడం తగదని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా చేపడుతాము చూడండి అంతవరకు ఎదురుచూడండి అప్పుడే విమర్శలకు దిగడం సమంజసం కాదంటూ హితవు పలికారు. అసెంబ్లీలో కూర్చుని బయటికి వచ్చి ఏదో చెమటోడ్చి కష్టపడ్డట్టు శ్వేత పత్రం అంటూ గగ్గోలు పడుతున్నారని విమర్శించారు. విభజన హామీలు కేంద్రం నుండి ఎన్ని తెచ్చారని మంత్రి ప్రభాకర్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ- మహమ్మదాబాద్

ప్రతి విద్యార్థి పై దృష్టి పెట్టి 10వ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలని మహబూబ్నగర్ డీఈవో రవీందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహమ్మదాబాద్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డీఈఓ తనిఖీ చేశారు.విద్యార్థులతో మాట్లాడారు. 10వ తరగతిలో సిలబస్ పూర్తి అయిన విషయాల్లో ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. 10 పరీక్షలు దగ్గర పడుతున్నందున ప్రతి విద్యార్థులు అంతా ఇష్టపడి కష్టపడి చదవాలని సూచి ంచారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. అంతకు ముందు నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని పరిశీలించి త్వరలోనే ప్రారంభోత్సవం చేపట్ట ఎందుకు ఏర్పాట్లు చేయాలని ఉపా ధ్యాయునికి సూచించారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో ఉన్న శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చి వేయడానికి గ్రామస్తుల సహకారం తీసుకొని కుల గోట్టమని సూచించారు. డీఈవో వెనకాల ఎంఈఓ వెంకటయ్య ఉన్నారు.

మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు బీసీకి కేటాయించాలి



నవతెలంగాణ- జడ్చర్ల

మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు బీసీకి కేటాయించాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. జడ్చర్ల పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ సేన నాయకుల సమావేశం నిర్వహించారు. బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని వచ్చే పార్లమెంటు ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్ని కేటాయించాలనీ కోరారు. బీసీలకు పార్లమెంటు సీటు ను కేటాయించినవారికి మా మద్దతు ఉంటుందన్నారు. లేనియెడల పార్లమెంటు ఎన్నికల్లో బీసీ వ్యతిరేక పార్టీలకుతగిన గుణపాఠం చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీసీసేన మండల అధ్యక్షులు బొల్లె మోని నిరంజన్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిలింగం పేట్ శేఖర్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, జిల్లా నాయకులుగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, పట్టణఅధ్యక్షులు శివ రాములు, నియోజకవర్గం కార్యదర్శి రామస్వామి, చాపల శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేశాం.. అప్పులపాలయ్యాం

- మమ్ములను ఆదుకోండి.
- అధికారులకు సర్పంచుల వినతి



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలో37 గ్రామ పంచాయతీలున్నాయి. శుక్రవారం బాలానగర్ మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో మండల సర్పంచులు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు వచ్చే విధంగా కృషి చేయాలని సర్పంచులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దాపు 5 సంవత్సరాల నుంచి గత ప్రభుత్వం సర్పంచులను ఏ అభివృద్ధి చెయాలన్న టార్గెట్స్ ఇచ్చి ఈ సమయం లోపు పూర్తి చెయ్యక పోతే సస్పెన్షన్ విధిస్తామని హెచ్చరించి వైకుంఠ ధామం నిర్మాణం,సీసీ రోడ్ల పనులు, రైతు వేదిక భవన నిర్మాణం, క్రీడ మైదానాల పనులు, ప్రతి సంవత్సరం నర్సరీ పనులు, గ్రామ పంచాయతి కార్యాలయ నిర్మాణం, అవెన్యూ ప్లాంటేషన్ చేశాం. జాతీయ రహదారి రోడ్ కు ఆనుకొని ఉన్న 5 గ్రామ పంచాయతీలు చెట్లు పెట్టించిందన్నారు.ప్రతి రోజు నీరు పోయించి అప్పుల పాలు చేయించింది. అలాగె గ్రామ పంచాయతి లకు గత 18 నెలల నుంచి కేంద్రం నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఇవ్వడం లేదు. అలాగె మిషన్ భగీరథ లో భాగంగా ఇంటింటి కనెక్షన్ పనులు చేయటం జరిగిందన్నారు. ఇన్ని పనుల బుజాన వేసుకొని అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన సర్పంచులు దాదాపు 100 మంది తెలంగాణ రాష్ట్రంలో అత్మ హత్యలు చేసుకోవడం జరిగింది. ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 10 లక్షల నుంచి 30 లక్షల వరకు నిధులు ప్రభుత్వము నుండి రావలసి ఉందన్నారు. అనంతరం బాలానగర్ మండల సర్పంచ్లు మండల అధకారులకు వినతి పత్రాన్ని అందజేశారు.

మైనార్టీ గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీలో ఉన్న మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, ఇంటర్మీడియట్ కు 2024 25 మొదటి విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సి పాల్ కె సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. 5 వ తరగతి ఇంటర్నెట్ మొదటి సంవత్సరానికి చేరడానికి ఆసక్తి గల విద్యార్థులు %www. tmreid. telanagna.gov.in% దరఖాస్తులు చేసు కోవచ్చని తెలిపారు.ఇక్కడ చేరిన విద్యార్థులకు 24 గంటల వేడి నీరు, సీసీ కెమెరాల భద్రత ,యూనిఫామ్, స్పోర్ట్స్ కిట్లు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పోషకాహారం అందిస్తున్నట్లు వారు తెలిపారు.అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత విద్యా బోధన, మైనార్టీ విద్యార్థులకు అరబ్బీ దీనియల్ బోధన ఉంటుందన్నారు. ముస్లింలు, బౌదులు, పార్సీలు, క్రైస్తవులు నాన్ మైనారిటీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక తరగతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు.మరిన్ని వివరాల కోసం విద్యా సంస్థ సమయంలో భగీరథ కాలనీ జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ సైన్స్ కళాశాలలో సంప్రదించగలరని కోరారు.

రేపు విస్తృతస్థాయి సమావేశం



ఆత్మకూరు : మక్తల్ పట్టణంలో ఆదివారం ద్వారకా ఫంక్షన్ హాల్‌లో మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీహరి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్ పరమేష్ శుక్రవారం ఒక ప్రక టనలో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా నియో జకవర్గ ఇన్చార్జి సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వా నితులుగా డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి వచ్చేయు చున్నారని తెలిపారు. ఆత్మకూరు పట్టణ, మండ లంలోని ముఖ్య నాయకులు ,ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ఎన్ రోలర్ లు, పార్టీ అభిమాన సం ఘాలు, మహిళలు ,కాంగ్రెస్ అభిమానులు అందరూ విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి

- తహసీల్దార్ అబ్రహాం లింకన్



మదనాపురం : మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ నమోదు ప్రక్రియను వేగ వంతం చేయాలని తహసీల్దార్ అబ్రహాం లింకన్ బీఎల్‌ఓలకు సూచించారు. మదనాపురం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో శుక్రవారం ఆయా గ్రామాల్లోని బూత్ లేవల్ ఆఫీసర్లకు పలు సూచనలు కల్పించారు. నూతనంగా ఓటరు నమోదు చేసుకునే వారుంటే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఓటర్ఐడీలో తప్పులు ఉంటే సరిచే యాలని సూచించారు. ఏ ఓటరు మీద అయినా అనుమానం ఉంటే అధి కారులకు వివరించాలని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండేటట్లు చూడాలని వెల్లడించారు. అలాగే ఎస్ఎస్ఆర్ 2024లో బాగంగా ఈ నెల 20,21 తేదీల్లో ఆయా పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటు నమోదును నిర్వహిస్తున్నామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్నికలను నిర్వహించడంలో అధికారుల పాత్ర కీలకం

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంట్ -2024 ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో సెక్టోరియల్ అధికారుల పాత్ర అతి ముఖ్యమైనదని, ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని , ఈవీఎం లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్ నందు నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు-2024 గద్వాల్, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన సెక్టోరియల్ ఆఫీసర్ల శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని, సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం, వి వి ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి వి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకొని ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చేసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకుముందస్తు జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. శిక్షణ పొందిన రోజు నుంచి పోలింగ్పూర్తి అయ్యే వరకు వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. పోలింగ్ సందర్భంగా ప్రతి పి ఓ తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్క్డ్ కాపీ, పీఓ,ఏపీఓ డైరీ, వారి విధులు ,పోలింగ్ కేంద్రం బయట తీసుకోవలసిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, మాక్ పోల్, ఈవీఎం ,వివి ప్యాట్ లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదివి తెలుసుకోవాలని, పీపీటీ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి సుబ్రమణ్యం, అలంపూర్ ఎన్నికల నోడల్ అధికారి ఆర్.డీ.ఓ చంద్రకళ, అన్ని మండలాల తహసీల్దార్ లు ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఎన్నికల విభాగం అధికారులు కరుణాకర్, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

'టెన్త్'లో వందశాతం ..
ఉత్తీర్ణతకు సహకరించాలి : కలెక్టర్



వనపర్తి : 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సాహం చాలా అవసరం, అందుకు ప్రతివిద్యార్థి తల్లీదం డ్రులు సహకరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. వనపర్తి జిల్లాలో 10వ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తామని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి, జిల్లాలో 10వ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో నిలుపడానికి విద్యా శాఖ తో పాటు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల కృషితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను బాగా ప్రోత్సహిస్తే జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టొచ్చని పేర్కొన్నారు . అందుకే జనవరి 20వ తేదీన తల్లిదండ్రులతో ఎస్.ఎం.సీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని,ఈ సమావేశానికి అందరూ విద్యార్థుల తల్లిదండ్రులే కా కుండా పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరు కావా లని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో వనపర్తి జిల్లా నుంచి 6903 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారని, ఇందులో ప్రభుత్వ, జడ్పీ పాఠశాల, కే.జీబీవీ, మోడ్రన్, గురుకుల పాఠశలల నుంచి 4225 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు . మిగిలిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వ, గురుకుల, కేజీబీవీ, మోడ్రన్ పాఠశాలల నుంచి రాసే విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించడానికి ఆది నుంచీ పకడ్బందీగా ప్రణాళికలు చేసుకున్నామని తెలిపారు. లక్ష్య అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాన్ని సులు వుగా సాధించేందుకు అవసరమైన ప్రణాళికతో విద్యాభ్యాసం చేయిస్తున్నట్లు తెలిపారు. సిలబస్ను జనవరి, 10 నాటికి పూర్తి చేసి 4 రివిజన్ పరీక్షలు, రెండు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ప్రకటించారు. పరీక్ష పత్రం సైతం డి. సి . ఈ.బి. వారు తయారు చేసినది ఇవ్వడం వల్ల విద్యార్థుల సామర్థ్యం ముందే తెలుసుకోవచ్చుచన్నారు. ప్రతి రోజు ఉదయం 8.30 నుండి 9.30 వరకు, సాయంత్రం 4.30 నుంచి 5.30 వరకు రెండు పూటలా సబ్జెక్ట్ ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేక తర గతులు నిర్వహించే విధంగా విద్యా శాఖ అధికారులను ఆదేశించామని తెలిపారు.ఈ సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం ద్వారా ఏ విద్యార్థి ఎక్కడ ఏ విభాగంలో వెనకబడి ఉన్నది గుర్తించి సబ్జెక్ట్ ఉపా ధ్యాయుల చేత ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రేరణ కల్పించేందుకు మానసిక వైద్య నిపుణుల చేత ఓరియెంటెషన్ తరగతులు నిర్వహించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా అను కున్న లక్ష్యాన్ని సాధించడానికి, తమ పిల్లల భవిష్యత్తు బాగుండటానికి విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ వంతు కృషి చేయాలని కోరారు.

14వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని
ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్



వనపర్తి : జనవరి 25న నిర్వహించే 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అన్ని విద్యా సంస్థలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహి ంచాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ ఈ సారీ జాతీయ ఓటరు దినోత్సవానికి nothing like voting, I vote for sure నామకరణం చేసినట్లు తెలి పారు. ఓటు ప్రాముఖ్యతపై ప్రజ లందరికి అవగాహన ఉండే విధంగా ముఖ్యంగా విద్యార్థులు, దివ్యంగులకు భాగస్వామ్యం కల్పిస్తూ నిర్వహించాలని తెలిపారు. ఓటు ప్రాముఖ్యతపై విద్యాసంస్థల్లో చర్చలు, పోటీలు, డ్రాయింగ్, స్కిట్, పాటల పోటీలు, పెయి ంటింగ్, వ్యాసరచన, వంటి పోటీలను నిర్వహించాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల సందర్భంగా తీసిన ఫోటోలు, వీడియోలను సోషల్‌మీడియాలో hastag#NVD2024, #vote DeneJayenge, #Nothin gLikeViting, #Bridging TheVoringGap పోస్ట్ చేయాలని సూచించారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి యువత ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా, ప్రతి ఓటరు తన ఓటును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్ర మాన్ని కోవిడ్-19 మార్గదర్శకాలు అనుసారం నిర్వహిస్తూ 25వ తేదీన విద్యాసంస్థలు, ప్ర భుత్వ శాఖలు, పీఎస్‌యూలు, జిల్లా అధికారులు కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది జాతీయ ఓటర్ దినోత్సవం ప్రతిజ్ఞా నిర్వహించాలని తెలిపారు. దివ్యాంగులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, సమాజంలోని బడుగు బలహీన వర్గాలను జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో భాగస్వాములను చేయాలనీ సూచించారు.

దరఖాస్తులను పరిష్కరించాలి..

ఓటరు నమోదుకు చేసుకున్న దరఖాస్తులన్నింటిని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. వనపర్తి జిల్లాలో కొత్తగా ఓటరు జాబితాలో పేర్లు నమోదుకు వచ్చిన దరఖాస్తులు, తొలగింపుకు ఫారం 7, మార్పు చేర్పు లు ఫారం 8 లను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల ఎలక్టరోల్ ఆఫీసర్ వికాస్ రాజ్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ఫారం 6,7,8 ల పెండెన్సి, పరిష్కారం, జనవరి, 20,21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ ఏర్పాటు పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి వివరిస్తూ తుది ఓటరు జాబిత ముద్రణకు ముందు ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. డూప్లికేట్ ఓట్లను గుర్తించి ఓటరు జాబితా నుంచి తొలగించాలని సూచించారు. జనవరి, 20, 21 తేదీల్లో నిర్వహించే ఓటరు నమోదు స్పెషల్ క్యాంపెయిన్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఫారం 6,7,8 లు దాదాపు 20,569 వచ్చాయని వాటిని క్షేత్రస్థాయిలో బీ.ఎల్.ఓ ల ద్వారా పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్పెషల్ క్యాంపెయిన్‌పై ఇప్పటికే మీడియా ద్వారా పలుమార్లు ప్రచారం నిర్వహించడం జరిగిందని, ప్రత్యేక క్యాంపెయిన్ పకడ్బందీగా నిరహించేదుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో పద్మావతి, తహశీల్దార్లు రమేష్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం

వీపనగండ్ల : మండల కేంద్రానికి చెందిన ఎత్తం విగ్నేష్ ఇటీవల అనారోగ్యం గురి కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న 1999 - 2000 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తోటి విద్యార్థులు అందరూ కలిసి ఆయన ఇంటికి చేరుకొని పరామర్శించారు. రూ.53000 రూపా యలను పోగుచేసి తోటి విద్యార్థి విగ్నేష్‌కు అందజేశారు. ఆరోగ్యం పట్ల ఆందోళన చెందవద్దని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, బత్తుల, గంగులు యాదవ్, ఎస్ రాజు, పురేందర్ గౌడ్, సువర్ణ, రంజిత్, నారాయణ , గణపతి, వేటూరి కురుమయ్య చిన్న రాముడు సిహెచ్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదలకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్



పెబ్బేరు : పంటలు ఎండిపోతున్నాయి.. సాగునీరు అందించాలని రైతులు చేసిన విజ్ఞప్తికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందించారని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్ అన్నారు. శుక్రవారం పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జూరాల కాలువ ఆయకట్టు కింద ఉన్న రైతుల విజ్ఞాపన మేరకు.. D6, D 9 కాలువల కింద ఖరీఫ్ లో సాగు చేసిన పంటలు ఎండి పోకుండా కాపాడాలని వనపర్తి కలెక్టరేట్ లో గత బుధవారం జరిగిన రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణ రావు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి దృష్టికి తీసుకురాగ ఇట్టి విషయమై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మేఘరెడ్డిసంబంధిత అధికా రులతో మాట్లాడగా జూరాలలో కేవలం తాగు నీటికి మాత్రమే నీటి సౌలభ్యం ఉందని తెలియచే యడంతో, కర్ణాటక ప్రభుత్వం చర్చలు జరిపి ఒప్పించి నారాయణపూర్ డ్యామ్ నుంచి 1000 క్యూసెక్కుల నీటిని ఈ నెల 20వ తేదీ నుంచి 4 రోజుల పాటు విడుదల చేయబోయే నీళ్లకు సంబంధించిన జీఓను ఇరిగేషన్ ఎస్ఈ సత్యశీల రెడ్డి కి పంపించడం జరిగింది. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నీటి విడుదలకు కృషి చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కి ధన్యవాదములు తెలుపుతూ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, పాతపల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు, పెబ్బేరు టౌన్ ఉపాధ్యక్షులు గంధం సునీల్ కుమార్,సూగురు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ నాయుడు, తోమాలపల్లి గ్రామ అధ్యక్షులు రంగన్న పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని..
మంత్రి జూపల్లికి వినతి

వీపనగండ్ల : మండలంలోని బొల్లారం గ్రామంలో గ్రామపంచాయతీ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా, గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బొల్లారం గ్రామ సీపీఐ(ఎం) నాయకులు గురువారం రాత్రి మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పెద్ద చెరువు గ్రామ శివారులో ఉన్న భూముల తో పాటు తూముకుంట, కొండూరు గ్రామాల శివారు రైతుల కూడా చెరువు ద్వారా సాగునీరు అందడం జరుగుతుందన్నారు ఈ చెరువు ఎత్తు పెంచి, కట్ట వెడల్పు చేసి, కట్ట కింది నుంచి వెళ్లే దారిని అదే కట్టకే కలిపి ర్యాంపు చేసి కట్టపైనే బాట వెళ్లేటట్లు చేసి మరమ్మతులు చేపట్టాలని కోరారు. అదేవిధంగా చెరువును సుందరీ కరణ చేసి పర్యాటక కేంద్రంగా చేపట్టాలని, వనపర్తి నుంచి కొల్లాపూర్ వెళ్లే ప్రధాన రహదారి నుంచి కొర్లకుంట మీదుగా బొల్లారం వచ్చే రోడ్డు శిథిలావస్థకు చేరిందని అభివృద్ధి పనులు చేపట్టాలని, అదేవిధంగా బొల్లారం నుంచి వల్లవాపురం, బొల్లారం నుంచి మీదుగా సింగోటం రోడ్డు పనులకు మరమ్మత్తులు చేపట్టాలని పేర్కొన్నారు. కొర్లకుంట మైసమ్మ మిట్ట నుండి తెల్ల రాళ్లపల్లి తండా లో రోడ్డు కలిసే చోట వరకు రోడ్డు పనులు కూడా చేపట్టాలన్నారు . సింగోటం రిజర్వాయర్ నుండి గోపాల్ దిన్నె రిజర్వాయర్ వరకు లింకు కెనాల్ పనులు త్వరగా పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కెనాల్ లో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం ఎకరాకు 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు . బొల్లారం వల్లభాపురం రెండు చివర్లలో రెండు గుట్టల మధ్య ఉన్న వాగుపై రిజర్వాయర్ నిర్మాణానికి ఇటీవల కాలంలో సర్వే పనులు చేపట్టడం జరిగిందని ప్రచారం జరుగుతుంది. మినీ రిజర్వాయర్ పూర్తి చేసేందుకు కృషి చేస్తే గ్రామాలకు తాగునీరు సాగునీరు సస్యశ్యామలంగా అందుతుందన్నారు గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం చోట చుట్టుపక్కల గుంతల మయంగా ఉందని గుంతలన్నిటిని పూడ్చి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేపట్టాలని కోరారు. ఈ ప్రాంతంలో మొక్కలు నాటి మినీ పార్కులుగా ఏర్పాటు చేయాలని కోరారు. ఉన్నత పాఠశాల పాఠశాల ప్రహరీ గోడ లేకపోవడం వలన విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందుల గురి కావడం జరుగుతుందని ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని ఆకాంక్షించారు. గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్డు పనులను కూడా చేపట్టాలన్నారు. తూముకుంట వైపుగా కొల్లాపూర్ పెబ్బేరు బస్సు సౌకర్యం ఉందని, కానీ పానగల్, వనపర్తి, కోడేరు, ప్రాంతాలకు వెళ్లాలంటే తెల్లరాళ్లపల్లి అడ్డరోడ్ వరకు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రయాణికులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని ఈ రూట్లో కూడా బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎం నాగిరెడ్డి, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి బాల గౌడ్, గ్రామ నాయకులు వి కృష్ణయ్య , తిరుపతయ్య, వెంకటస్వామి రంగస్వామి మన్యం గౌడ్, మల్లేష్, రామకృష్ణ, నాగరాజు శివ, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిక్కచ్చిగా రాయడంలో ..
నవతెలంగాణ దినపత్రికది కీలక పాత్ర : జెడ్పీటీసీ



మదనాపురం : నిజాలను నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ దినపత్రిక కీలక పాత్ర పోషిస్తుందని వనపర్తి జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో శుక్రవారం తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఏఎస్ఐ గోపాల్ రెడ్డి, నవతెలంగాణ రిపోర్టర్ పల్లెపాగ విజయ్ అధ్వర్యంలో మండల, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 2024 నూతన సంవత్సర నవతెలంగాణ క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నెలకొన్న సమస్యలు, ప్రజల ఇబ్బందుల పట్ల ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధుల చెంతకు చెరవేసి నవతెలంగాణ అత్యంత కీలకంగా పరిష్కార మార్గాలు చూపిస్తుందని అన్నారు. ప్రజల మనుగడతో దినదినం అభివృద్ధి చెందుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక ముద్రికను పొందుతున్న నవతెలంగాణకు అందరి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలో అందరి పక్షాన నిలబడి నిక్కచ్చిగా వార్తలు వెలువడిస్తున్న రిపోర్టర్ విజయ్ పల్లెపాగను మండల బీఆర్ఎస్ నాయకులు, సీపీ(ఐ)ఎం నాయకులు, అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు కురుమన్న, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,సర్పంచులు రామ్ నారాయణ,జగన్,వాకిట బ్రహ్మమ్మ సత్యం,శివ శంకర్,కోట్ల రాములమ్మ తిరుపతయ్య, పద్మమ్మ అంజన్న, శ్రావణిజమ్ములు, సీనియర్ నాయకులు కారెడ్డీ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కుల అనురాధనాగన్న యాదవ్, సీపీ(ఐ)ఎం మండల కార్యదర్శి వెంకట్రాములు, వార్డ్ సభ్యులు చెన్నయ్య, వెంకటేష్, విష్ణు, ఆయా గ్రామాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ చైర్మన్‌కు అభినందన..



ఆత్మకూర్ : అమర చింత మున్సిపాలిటీ కేంద్రంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా వివిధ క్రీడలను నిర్వహించడం జరిగింది .ఈ క్రీడలకు సహకరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ చైర్మన్ కే నాగరాజు గౌడ్‌ను శుక్రవారం అమరచింత పట్టణానికి చెందిన క్రీడాకారులు, క్రీడాభిమానులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ , ఆత్మకూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, అమర చింత వైస్ చైర్మన్ జీఎస్ గోపి,వీరేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

- డీపీఎంఓ కృష్ణ, డాక్టర్ రతన్ కుమార్



మదనాపురం : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీపీఎంఓ కృష్ణ తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఈ నెల 30వ తేదీన గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మదనాపురం మండలం దుప్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు క్షయవ్యాధి నిర్మూలన పట్ల వైద్య సిబ్బంది చేత పలు విభాగాల్లో కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. క్షయవ్యాధి మైకో బాక్టీరియం లెప్రా అనే సూక్ష్మ క్రిమి వలన అతి సామాన్య మైన వ్యాధి అని అన్నారు. చర్మానికి, నరాలకు సోకి నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు బహిర్గతమవుతాయని గుర్తు చేశారు.ఈ వ్యాధి వంశపారపర్యం కాదని సోకిన వారు సకాలంలో చికిత్సలు పొందితే నివారణ చేపట్టవచ్చని వెల్లడించారు. విద్యార్థులు వ్యాధులపై పలువురికి అవగాహన కల్పించాలని సూచించారు. పోటీ పరీక్షల అనంతరం విద్యార్థులను స్థానిక వైద్యాధికారి డాక్టర్ రతన్ కుమార్ స్థానిక ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులుతో కలిసి అభినందించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రమీల, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా కార్యకర్త సలీమ బేగం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖానాపురం గ్రామంలో ఎంబీ యేరుషలేం చర్చ్ శుక్రవారం 39వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ చైర్మన్, కే. నాగరాజు గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంఘానికి ఐదు లక్షల రూపాయలు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా విరాళం అందజేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కే నాగరాజ్ గౌడ్ ను సంఘస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్ ,మక్తల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తులసిరాజు ,ఆత్మకూరు మండల మాజీ మండలా ధ్యక్షుడు రహమతుల్లా ,అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి ,ఆత్మకూరు మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ చెన్నయ్య ,హాజ్మత్, నాగేష్ ,లింగన్న గౌడ్ , ఎంబి యేరుషలేంసంఘ కాపరి సుమన్, సంఘస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కావలి సువర్ణ పోరాటం మరచిపోలేనిది..

- బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు వడ్డే రాములు



మదనాపురం : మలిదశ తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన కావలి సువర్ణ పోరాటం మరచిపోలేనిదని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు వడ్డే రాములు అన్నారు. శుక్రవారం మదనాపురం మండల కేంద్రంలో ఆమెకు ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కొత్తకోట మండలంలోని మిరాశిపల్లి గ్రామానికి చెందిన కావలి సువర్ణ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప ఉద్యమ నాయకురాలని కొనియాడారు. అలాంటి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా మాజీ సభ్యులు కారెడ్డి రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గన్నేపల్లి మనోజ్ కుమార్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బాలస్వామి, నాయకులు నరసింహ గౌడ్, భాస్కర్ గౌడ్, వడ్డే శాంతన్న, సుధాకర్, జ్ఞానేశ్వర్, పెద్ద రాజు, హరి ప్రసాద్, మహమ్మద్, లక్ష్మయ్య రాములు తదితరులు ఉన్నారు.

గురుకుల దరఖాస్తుల గడువు పెంపు

నవతెలంగాణ-తెలకపల్లి



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఐదవ తరగతి, ఇంటర్ ప్రవేశానికి ఈనెల 20వ వరకు దరఖాస్తు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సాయిలత శుక్రవారం తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 20లోగా ఆన్‌లైన్‌లో రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గురుకుల ప్రవేశాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందని, ఇంటర్మీడియట్ కోసం రూ.200 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 4న ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న బాలికలు ఎంపీసీ, బైపీసీ, ఒకేషనల్ కోర్సులలో చేరేందుకు ఫిబ్రవరి 5వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గురుకులాలలో నాణ్యతతో కూడిన విద్య, పోషక విలువలు కలిగిన భోజనం, బ్రేక్‌ఫాస్ట్, స్నాక్స్, ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, మూడు జతల యూనిఫాం అందిస్తారని చెప్పారు. ఒకసారి ఐదో తరగతి అడ్మిషన్ పొందితే ఇంటర్ వరకు కార్పోరేట్ దీటుగా నాణ్యమైన విద్యనందించబడుతుందని ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ప్రన్సిపల్ కోరారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన డిప్యూటీ తహసిల్దార్

నవతెలంగాణ-తాడూర్



నవతెలంగాణ 2024 క్యాలండర్ తాడూర్ మండల కార్యాలయ సముదాయంలో డిప్యూటీ తహసీల్దార్ అహ్మద్ అలీ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియపరుస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిక్కచ్చిగా పనిచేస్తుందన్నారు. ఈ విధంగా ఇంకా ఈ పత్రిక అంచలంచలుగా ఎదగాలని, ఇందులో పనిచేస్తున్న సిబ్బందికి, రిపోర్టర్లకు, స్టాపర్లకు, మేనేజర్, ఎడిటర్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ గడ్డం బంగారయ్య, మెట్రో ఈవినింగ్ జిల్లా స్టాపర్, మాదిగ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు పంగిడి చెరువు వెంకటస్వామి, నవతెలంగాణ జిల్లా ఇన్చార్జి రమేష్, తెలుగు సత్తా రిపోర్టర్ రాజు, ఏఐటీసీయు జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, మహమ్మద్ హసన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



ఉప్పునుంతల : మండల కేంద్రంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో తబితారాణి చేతుల మీదుగా నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోతో పాటు డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు, మండల నాయకులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యాప నిఖిల్ రెడ్డికి ఘన సన్మానం



ఊరుకొండ : మాధారం సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్‌రెడ్డి(డీఎస్‌ఆర్)ను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డీఎస్ఆర్ యువసేన సభ్యులు ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. నిఖిల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో లేనందున మండల కేంద్రానికి విచ్చేసిన ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, వార్డ్ మెంబర్ రవి, భాస్కర్, సంగప్ప, రాజు, అంజి, ప్రసాద్, శ్రీశైలం, ఆది ఉన్నారు.

గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా కళ్యాణ్ నాయక్



ఊరుకొండ : ఊరుకొండ మండలం ఊరుకొండపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్యా తండాకు చెందిన డాక్టర్ కళ్యాణ్ నాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులుగా నియమించడం హర్షిదాయకమని ఓబీసీ జిల్లా అధ్యక్షులు, నర్సంపల్లి సర్పంచ్ వాగుల్దాస్ నిరంజన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నిరంజన్‌గౌడ్ విలేక రులతో మాట్లాడుతూ గిరిజన జాతి ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమ నేత, 2018 దేవరకొండ బీజేపీ కాంటె స్టెడ్ ఎమ్మెల్యే, అనునిత్యం ప్రజా సమస్యలపై గళం విప్పే ప్రజా నాయకుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే నాయకుడికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు.

ఇల్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు నిర్మిస్తాం

- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే
- దేశంలోని ప్రతి మారుమూల గ్రామానికి మోదీ గ్యారెంటీ వాలీ గాడి
- కేంద్ర ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుతోనే తెలంగాణకు అభివృద్ధి బాటలు

నవతెలంగాణ-బిజినేపల్లి



ఇల్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు నిర్మిస్తామని, విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర పేదల సంక్షేమం, ఆరోగ్యానికి ఒక వరం అని నిరూపిస్తోందని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే అన్నారు. 'మోదీ హామీ వాహనం' దేశంలోని ప్రతి మారుమూల గ్రామాలకు చేరుతోందని, అధికారులు, రాజకీయ నాయకులు గ్రామాల్లో, దేశంలోని ప్రతి మారుమూల గ్రామల ప్రజల ఇంటి వద్దకు వస్తారని ఎవరు అనుకున్నారని కేంద్ర మంత్రి అన్నారు. శుక్రవారం బిజినపల్లి మండలంలోని సల్కరిపేట గ్రామంలో నిర్వహించిన వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా 'మోదీ కి గ్యారెంటీ'పై చర్చ జరుగుతోందన్నారు. హైదరాబాద్ లాంటి మహానగరమైనా, నాగర్‌కర్నూల్‌లోని చిన్న గ్రామమైనా 'మోదీ కి గ్యారెంటీ వాలీ గాడి' దేశంలోని ప్రతి మూలకు చేరుతోందన్నారు. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికై అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ ఎయిమ్స్ లాంటి అత్యున్నతమైన వైద్య సదుపాయాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రైల్వే అభివృద్ధి కోసం 17శాతం రైల్వే విస్తీర్ణ పనులను చేపట్టి ప్రతి ఒకరికి సులభతరం చేసిందన్నారు. హైదరాబాదు నుండి తిరుపతికి వందే భారత్ రైలును మోడీ ప్రారంభించారని, నాగర్‌కర్నూల్ జిల్లా మీదుగా త్వరలోనే రైలు తిరగనున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో హైవేల విస్తరణకై ఇప్పటి వరకు రూ.1.2లక్షల కోట్లను జాతీయ రహదారులను నెలకొల్పిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదే అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత అనే నాలుగు కులాలు సాధికారత పొందినప్పుడే సాధికార భారత్‌కు భరోసా లభిస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 250 గ్రామ పంచాయతీల్లో వికసిత్ యాత్ర జరిగిందని, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ యాత్ర జరగనున్నట్లు మంత్రి చెప్పారు. ప్రభుత్వ పథకాలలో సరైన లబ్దిదారులెవరూ వదిలిపెట్టకుండా చూడడమే యాత్ర యొక్క అతిపెద్ద లక్ష్యమన్నారు. డిసెంబర్ 17వ తేదీ నుండి కొనసాగుతున్న యాత్రకు దేశంలోనే అత్యున్నతమైన స్థాయిలో ఉండే అధికారి యాత్రను పర్యవేక్షిస్తున్నారని, ఇంకోనెల అదనంగా ఈ జిల్లాలో యాత్ర కొనసాగుతుందన్నారు. మహిళలందరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చూస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ఇల్లు లేని లబ్దిదారులకు పక్కా ఇండ్లు నిర్మించి తీరుతామని ఆయన భరోసా ఇచ్చారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణ గత కేసీఆర్ ప్రభుత్వం అమలుపరచలేదని, ఇప్పుడు తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ అమలవుతుందన్నారు. యాత్ర ప్రారంభమైనప్పటి నుండి సుమారు 12లక్షల మంది కొత్త ఉజ్వల యోజన లబ్ధిదారులు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. 2కోట్ల మంది మహిళలను లక్షాధికారులు చేయడమే మోడీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. రేపు 22వ తేదీన అయోధ్యలోని రామ జన్మభూమి రామ్‌లీలా స్థలంలో ప్రధాని నరేంద్ర మోడీ రాముని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేయు కార్యక్రమాన్ని భారతీయులకే కాకుండా ప్రపంచ దేశాలకు గర్వ కారణమన్నారు. ప్రభుత్వ సంస్థలకు 22వ తేదీ మధ్యాహ్నం నుండి కేంద్రం సెలవు ప్రకటించిందని ప్రతి ఒక్కరూ ఆ కార్యక్రమాన్ని వీక్షించాలన్నారు. అంతకు ముందు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ రాజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో భారత్ విక్షిత్ సంకల్పయాత్ర విజయవంతంగా కొనసాగుతుందని జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు పుష్కలంగా లభిస్తున్నాయని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరడమే యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భారత్ వికసిత్ సంకల్ప యాత్ర ద్వారా ప్రతి లభిదారుడికి నేరుగా గ్రామాల్లోని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ యాత్రలో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందాలన్నారు. అంతకుముందు విక్షిత్ భారత్ యాత్ర ప్రధాని మోడీ సందేశాన్ని వీక్షించి, 2047 నాటికి అభివృద్ధి భారత్‌గా అవతరించేందుకు సంకల్పయాత్ర ప్రతిజ్ఞను చేశారు. అనంతరం వివిధ బ్యాంకుల ద్వారా జిల్లాలోని మహిళ సంఘాలకు చెక్కులను అందజేశారు. బ్యాంకర్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి జిల్లాలోని లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దిలీప చార్య, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎల్ఎన్ సుధాకర్ రావు, యూనియన్ బ్యాంక్ డీజీఎం సత్యనారాయణ, డీఆర్డీప పీడీ నర్సింగ్ రావు, నాబార్డ్ డీడీఎం అఖిల్, ఎల్‌డీఎం కౌశల్ కిషోర్ పాండే, డీఎంహెచ్వో సుధాకర్ లాల్, విక్షిత్ భారత్ యాత్ర జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్రకళ, ఉప సర్పంచ్ డాక్టర్ రవి నాయక్, వివిధ బ్యాంకుల అధికారులు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

జంతువులను హింసించడం నేరం

- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు



జంతువులు, వన్యప్రాణుల పట్ల కరుణతో వ్యవహరించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. జనవరి 14 నుండి 31 వరకు జరుగుచున్న జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జంతు సంక్షేమ సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతువులను హింసించడం, వాటిని బహిరంగంగా వధించటం, వన్యప్రాణులను వేటాడటం వంటివి నేరంగా పరిగణిస్తామని హెచ్చరించారు. జంతువులు, వన్యప్రాణుల పట్ల కరుణ చూపించాలని ఎక్కడైన దొరికిన అటవీ శాఖ వారికి అప్పగించడం, అడవిలో వదిలేవేయడం చేయాలన్నారు. పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు రోగనిరోధక టీకాలు ఇప్పించాలని సూచిం చారు. మాంసానికి ఉపయోగించే మేకలు, గొర్రెలు వాటిని బహిరంగ ప్రదేశాల్లో కాకుండా స్లాటర్ కేంద్రాల్లోనే వధించాలని, అదికూడా వైద్య పరీక్షలు నిర్వహించి ఎలాంటి అనారోగ్యంతో లేదని డాక్టర్ ద్వారా ధ్రువీకరణ పొందాకే వధించాల న్నారు. వీధి కుక్కలను నియంత్రించడానికి ఏబీసీ కేంద్రం నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, స్లాటర్ హౌస్ (జంతు వధశాల) వెంటనే నిర్మించాలని మున్సిప ల్ కమిషనర్‌ను ఆదేశించారు. రోడ్లపై జంతువులను వదిలితే వాటిని ఒకచోట ఉంచేవిధంగా బందెలదొడ్డి ఏర్పాటు చేయాలని, రోడ్డుపై జంతువులను వదిలేసిన యజమానులకు జరిమానా విధించాలన్నారు. జరిమానా కట్టడానికి ముందుకు రాని పక్షంలో నామమాత్రపు రుసుము తీసుకొని ఇతరులకు ఇచ్చేయాలన్నారు. ఇరుకుగా ఎక్కువ జంతువులను తరలిస్తే గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పెంపుడు జంతువులను అమ్మడం, కొనడం నేరమని, అందుకు రిజి స్టర్ చేసుకొని అనుమతి పత్రం పొంది ఉండాలన్నారు. పెంపుడు జంతువులను ప్రేమించే విధంగా పిల్లలకు ఆసక్తి కలగడానికి పాఠశాలల్లో వ్యాస రచన పోటీలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించారు. వేసవి కాలంలో పశువులకు నీటి అవస రం ఎక్కువగవుంటుంది. కాబట్టి గ్రామ పంచాయతీలలో ఉన్న అన్ని పశువుల నీళ్ళ తొట్లను నీటితో నింపేవిడంగా చర్య తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పశు సంవర్ధక అధికా రి డా.జి.బి.రమేష్, ఆర్‌టీఓ ఎర్రి స్వామి, మున్సిపల్ కమిషనర్, నాగర్ కర్నూల్ జంతు సంక్షేమ సంస్థ ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, మెంబర్లు మార్కెటింగ్ అధికారిణి బాలమణి, డీఈఓ గోవిందరాజులు, డీపీఓ కృష్ణా పాల్గొన్నారు.

హత్య కేసులను చేదించిన పోలీసులు : ఎస్పీ

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పరిధిలోని హత్య కేసులను చేదించిన పోలీసులు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని విచారించిన పోలీసులు వెలుగులోకి వచ్చిన రెండు హత్య వివరాలు కల్వకుర్తి వాసి వెంకటేశ్, తెలకపల్లి మండలం వట్టిపల్లి వాసి అలివేలు ఇద్దరు కలిసి బస్టాండ్లలో ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి ఆటోలో మీ స్వగ్రామాల్లో దింపుతామని మాయమాటలు చెప్పి తర్నికల్ గ్రామానికి చెందిన నాగమ్మ, బల్మూరు గ్రామానికి చెందిన బాలకిష్టమ్మలను హత్య చేశారు. వారి దగ్గర ఉన్న వెండి, బంగారు ఆభరణాలను తీసుకొని జలసాలు నిర్వహిస్తుండగా పోలీసుల పెట్రోలింగ్‌లో అరెస్టు చేసి విచారించగా నిందితుల నుంచి రూ.4లక్షల విలువైన బంగారు, వెండి నగలు స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను రిమాండ్‌కు పోలీసులు తరలించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి, సోమ నరసింహ, అనుదీప్, అచ్చంపేట ఎస్సై రమేష్, కల్వకుర్తికి సాయికృష్ణ, అనుదీప్, రమేష్, కృష్ణ, చిరంజీవి, నిజాముద్దీన్, కిషోర్ రెడ్డి, మురళీకృష్ణ, శ్రవణ్ వీరికి ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించి కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ఈనెల 26న స్థానిక పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించే 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత ఏడాది ఆగస్టు 15న



నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులందరూ సమన్వయంతో బాగా నిర్వహించారని, ఈసారి కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పెరేడ్ మైదానంలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ డీఆర్డీఏ, అటవీ, హార్టికల్చర్, అగ్రికల్చర్, వెటర్నరీ, ఎస్సీ కార్పొరేషన్, శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, తాగునీరు, సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితరంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తహశీల్దార్, మునిసిపల్ కమిషనర్లకు సూచించారు. విద్యార్థులు నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలను ముందుగానే తిలకించి ఎంపిక చేయాలని డీఈఓ గోవిందరాజులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ కే.సీతారామారావు, ఏవో డి.చంద్రశేకర్ వివిధ శాఖల జిల్లా అధికారులు డీఎస్పీ మోహన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి, ఆర్డీవో రాంరెడ్డి, తహసిల్దార్ చంద్రశేకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాడుదాం

- తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం



నవతెలంగాణ-కందనూలు

దేశంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు ప్రజల హక్కుల పరిరక్షణకై పోరాడుదామని సీఐటీయూ తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు పిలుపుతో శుక్రవారం కార్మిక కర్షకుల ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ 1982 సంవత్సరం జనవరి 19వ తేదీన తమిళనాడు రాష్ట్రంలో కార్మికులు సాధారణ సమ్మె నిర్వహించిన సందర్భంగా కార్మిక సంఘాలు రైతులకు కనీస మద్దతు ధరలు కావాలని, వ్యవసాయ కార్మికులకు గౌరవప్రదమైన వేతనాలు చెల్లించాలని ఆహార ధాన్యాలు ఇతర నిత్యావసర వస్తువులను ప్రజలకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ చేసిన సమ్మె రాష్ట్రంలో విజయవంతం అయ్యిందన్నారు. ఈ సమ్మె నిర్వహిస్తున్నందుకు తమిళనాడు రాష్ట్రంలోని డెమోక్రటిక్ సోషలిస్ట్ పార్టీ, సోషలిస్ట్ పార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, సీపీఐ, సీపీఐ(ఎం), జనతా లోక్‌దళ్ జన్వాది పార్టీలు సమిష్టిగా సంతకాలు చేస్తూ ఆ సాధారణ సమ్మెకు మద్దతు ప్రకటించాయన్నారు. అదే సందర్భంలో రాష్ట్రంలోని 13 యోజన విద్యార్థి సంఘాలు సైతం మద్దతు ప్రకటించాయంటే ఆ సాధారణ సమ్మె ఎంత గొప్పదో అని గుర్తుంచుకోవాలని వారు పిలిపించారు. ఆ సమ్మె సందర్భంగా పోలీసు జరిపిన కాల్పుల్లో ముగ్గురు వ్యవసాయ కార్మికులు అమెజాన్, నాగురావు, జ్ఞాన సేకరం ముగ్గురు పోలీస్ కాల్పుల్లో చనిపోయారని ఆనాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జనవరి 19వ తేదీని కార్మికుల కర్షకుల ఐక్యత దినోత్సవంగా నిర్వహిస్తూ ఐక్య పోరాటాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. ఆ చనిపోయిన కార్మికులకు తమిళనాడు రాష్ట్రంలో ప్రతి కార్మికుల నుంచి ఒక రూపాయి సంవార్త నిధి సేకరించి చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారన్నారు. ఇదేవిధంగా దేశవ్యాప్తంగా ఇటువంటి ఆనవాయితీ కొనసాగిస్తున్నామన్నారు. దేశంలో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతులు చేపట్టిన ఉద్యమానికి కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడం వల్లనే కేంద్రంలోని బీజేపీ రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలను విరమించుకున్నాయన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నిక ల్లో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు బీజేపీని ఓడించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గారంటీలు, రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి.అంజనే యులు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి.బాల్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రమేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్, బాలరాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.పర్వతాలు, పి.రామయ్య జి.అశోక్, గగ్గలపల్లి శివ, సత్యం పాల్గొన్నారు.

దుర్గం కృష్ణ ప్రసాద్ గౌడ్ అకాల మరణం తీరని లోటు

- డిఇఓ గోవిందరాజులు

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్‌పీసీ కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయుడు దుర్గం కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆకస్మిక మరణం పట్ల నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు, డీఈఓ కార్యాలయ సిబ్బంది శుక్రవారం డీఈఓ కార్యాలయంలో సంతాపం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం ఆయన హార్ట్‌ఎటాక్‌తో అకాల మరణం సంభవించడం జిల్లా విద్యా శాఖకు తీరని లోటు అన్నారు. ప్రసాద్ గౌడ్ తన వృత్తిని అంకితభావంతో ప్రేమిస్తూ ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్ది ఉత్తమ క్రీడాకారులను రూపొందించేందుకు నాగర్‌కర్నూలు జిల్లా మొదటి స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శిగా తన విధులను సమర్థవంతంగా నిర్వహించి, జిల్లాలో పాఠశాల క్రీడలను బలోపేతం చేసేందుకు తను ప్రయత్నించారన్నారు. డీఈవో కార్యాలయ విధుల్లో ఏ ఒక్కరోజు కూడా విధులకు గైర్హాజరు కాకుండా ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రతి ఒకరి మనల్ని పొందిన వ్యక్తిగా ప్రసాద్ గౌడ్ ఉన్నారన్నారు. ఎస్‌పీసీ కార్యదర్శిగా ప్రభుత్వ పాఠశాలల్లో స్టేట్ పోలీస్ క్రెడిట్ ఏర్పాటుకు ఆయన ఏంతగానో తోడ్పాటునందించారన్నారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్నా అనుబంధాన్ని ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని, మంచి పేరు తెచ్చుకొని అకాల మరణం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, డీఈఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, కేజీబీవీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందించడం దైవసంకల్పం



వెల్దండ : ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం దైవసంకల్పంగా భావించాలని గౌడ సంక్షేమ సంఘం తాలుక ఉపాధ్యక్షుడు తిరుమన్ దాసు నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం మండలం కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గట్టు తిరుపతయ్య గౌడ్ రూ.10వేలు, బాదేపల్లి బాలరాజు గౌడ్ రూ.5వేలు అందజేశారు. ఆలయా నికి విరాళం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకు లు ఉడుతాల వెంకటయ్య గౌడ్, అయిల నాగేష్ గౌడ్, చిల్వేరు వెంకటయ్య గౌడ్, టీ.అశోక్ గౌడ్, గట్టు వెంకటయ్య గౌడ్ ఉన్నారు.

చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

- పొదిల రామయ్య

నవతెలంగాణ-కందనూలు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 50 లక్షల మంది రవాణారంగా ఆటో కార్మికులకు వెంటనే ప్రత్యాయ మార్గాలు చూపించాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామంలో ఎండి. గులాం అనే ఆటో డ్రైవర్ ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. దీనికి ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం అందులో భాగంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టడం వల్ల అతని యొక్క జీవనాధారం కోల్పోయి ఆటో నడవక కిస్తీలు కట్టలేక తీవ్రమైన ఇబ్బందులు పడి ఇంట్లో 8గంటల ప్రాంతంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో యూనియన్ నాయకులతో చర్చలు జరుపుతామని కాలయాపన చేస్తూ ఉండటం వల్ల రాష్ట్రంలో అనేకమంది ఆటో డ్రైవర్లు ఉపాధి కరువై కిస్తులు కట్టలేక అనేకమంది ఆటో డ్రైవర్లు ఈరోజు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి కనిపిస్తోంది. కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయకుండా ఆటో డ్రైవర్లకు వెంటనే ఉపాధి చూపించాలని అదేవిధంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేరళ తరహా సహరియా తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని 2019 మోటార్ వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ఆటో యూనియన్ నాయకులు చింత శివకుమార్, సుధాకర్, కృష్ణ, శివరాములు, కురుమయ్య, బాలరాజు, రాజు, వెంకటయ్య, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీపీ



గట్టు: మండలంలోని గొర్లఖాన్దొడ్డి గ్రామంలో శుక్రవారం ఆకస్మాత్తుగా పాఠశాలలను సంద ర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లించారు. అనంతరం ఏజెన్సీలతో మాట్లాడుతూ మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనాన్ని విద్యా ర్థులకు వడ్డించాలన్నారు. అంతే కాకుండా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇలాగే ప్రతిరోజు భోజనం విద్యార్థులకు అందించాలనిచ వంట ఏజెన్సీలు, ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంబడి ఎంపీటీసీ బజ్జయ్య నాయుడు, వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గిరక పోటీలు ప్రారంభం



గట్టు : మండలంలోని రాయపురం గ్రామంలో గోకరమై ఉర్సు సందర్భంగా ఏర్పాటు చేసిన ఎద్దుల గిరక పోటీలను గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత ప్రార ంభించారు. అనంతరం ఆమె మా ట్లాడుతూ గ్రామాలలోని ఉర్సులు, జాతరలో , పండ గలు రావడం వల్ల గ్రా మంలో పండుగ వాతావరం ఏర్పడుతుందని తెలియజేశారు. ఇలాంటి పోటీలు పెట్టడంతో తదితర గ్రామాల నుంచి ఈ గిరక పోటీలను చూడడానికి వస్తూ ఉంటారని పేర్కొన్నారు. ఇలాంటివి ఉర్సు, జాతర్లు చేయడంతో గ్రామం బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, బండ్ల రాజశేఖర్ రెడ్డి, గట్టు సత్యనారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబన్న , గౌండ్ల నల్లరెడ్డి, కురువ నరసింహులు, కిందికేరి నర్సిం లు, పూజారి వెంకటేష్, సాలె కర్రెప్ప, నర్సప్ప, ఉషనప్ప, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కర్షక ఐక్యత బలపడాలి

- వ్యవసాయ కార్మికసంఘం జిల్లాప్రధాన కార్యదర్శి గోపాల్



నారాయణపేటటౌన్ : మనిషికి రెండు కళ్లు ఎంత ముఖ్యమో దేశానికి కార్మిక, కర్షకులు అంతే ముఖ్యమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ , సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా సదస్సులో పాల్గొని మాట్లాడారు భారతదేశంలో 72 కోట్ల మంది రైతులు, 50 కోట్ల స్థానిక శ్రామికులు ఉన్నారని, వారి సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం కాపాడడం లేదని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయాన్ని రైతాంగాన్ని బడా కంపెనీలకు అప్పజెప్పేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫల ప్రయత్నం చేసిందన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలన్నిటిని సవరించి నాలుగు కోడ్లు నాలుగు కార్మిక కోడ్లు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే విధానాలను కేంద్ర ప్రభుత్వం ఆలం ఇస్తుందని విమర్శించారు. భారతదేశంలో రైతులు కార్మికులు ఏకమై 1982 జనవరి 19న మద్రాసులో ఐక్యమత్యంతో పోరాటం చేశారని, ఆ పోరాటంలో 9 మంది అసువులు బాశారని గుర్తు చేశారు. వారి పోరాట స్ఫూర్తితో ప్రతి సంవత్సరం జనవరి 19న కార్మిక కర్షక ఐక్యత దినాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సుకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకుడు మహేష్ కుమార్గౌడ్ అధ్యక్ష వహించారు.

ప్రతి అక్షరం ప్రజల పక్షం

- కాంగ్రెస్ యువ నాయకులు కొత్తకోట కార్తీక్ రెడ్డి



ఊట్కూర్ : నవ తెలంగాణ దినపత్రికలు వచ్చే ప్రతి అక్షరం ప్రజల పక్షం అని మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ యువ నాయకులు కొత్తకోట కార్తీక్రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లో నవతెలంగాణ దినపత్రిక2024 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో నవతెలంగాణ పత్రిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకునే వెళ్లే విధంగా ఉంటుందన్నారు మన సమాజంలో జరుగుతున్న అనేక విషయాలను వార్తల రూపంలో ప్రజల కు తెలియజేస్తున్న పత్రిక నవ తెలంగాణ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మణెమ్మ మండల కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి ఎల్కోటి జనార్దన్ రెడ్డి లింగం రవికుమార్ మోహన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి బస్వరాజ్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ కుర్షిత్ సాబ్ జలాల్ అజీమ్ నాగేష్ గౌడ్ మహమ్మద్ హుస్సేన్ ప్రశాంత్ భీమా కవి నవతెలంగాణ పత్రిక విలేఖరి అజీమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



గట్టు : నవతెలంగాణ క్యాలెండర్ మండలం కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ విజయకుమార్ ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలోని ఐసీపీఎస్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అమరులకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

- పాలమూరు కావలిసువర్ణ 14 వ వర్ధంతి



ఇటిక్యాల : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలర్పించిన మొదటి మహిళా యోధురాలు కావలి సువర్ణ 14 వర్ధంతి సందర్భంగా ఎర్రవల్లి మండలకేంద్రంలో ప్రధాన కూడలిలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ముందుగా సువర్ణ చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించారు. ఈసందర్భంగా తెలంగాణ అమరుల కుటుంబాల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కావలి మణ్యం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ విముక్తి పోరాటంలో పన్నెండువందలమంది వీరులు తమ ప్రాణాలర్పించరన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన అమరులను ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే గుర్తించాలని, కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అమరుల కుటుంబాలకు ఎన్నో హామీలిచ్చిందని, ప్రతి అమరుని కుటుంబానికి ఇస్తామన్న రెండువందలయాబైగజాల ఇంటిస్థలం, నెలకు ఇరవై ఐదువేల పెన్షన్ను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినమైన జూన్ రెండు వరకు అమలుచేయాలన్నారు. అమరుల కుటుంబాలకు దక్కాల్సినవన్నీ కూడా వర్తింపజేయాలని మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాగన్న,బీమేశ్వర్ రెడ్డి,కృషసాగర్, పరుశురాం, తిమ్మారెడ్డి, డాక్టర్ వినోద్, బీజేపీ నాయకుడు రాజెష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కందుల కొనుగోలు కేంద్రం పారంభం

ఉండవల్లి : ప్రభుత్వం రైతుల నుంచి నేరుగా కందులను కొనుగోలు చేసేందుకు సిద్ధమైనట్లు కలుగొట్ల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఉంచాల గజేంద్ర రెడ్డి తెలిపారు. శనివారం అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్లో ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ధరల స్థిరీకరణ పద్ధతి ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు ఆసక్తి ఉన్న రైతులు ప్రభుత్వ నిబంధనలు నిబంధనల మేరకు మార్కెట్ యార్డ్లో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారం భోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే విజయుడు హాజరవుతున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్క్ ఫైడ్ ఆధ్వర్యంలో కొనుగోలు వ్యవసాయసహకార సంఘం సొసైటీ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు.

సకాలంలో ఇంజినీరింగ్ పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో మంజూరైనా ఇంజినీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ అధికారులను కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ ఈ. ఈ ,డీఈలతో, టీ.ఎస్. ఎం.ఐ.డీ.సీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులను పనుల పురోగతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇంజినీరింగ్ వర్క్స్ సాంక్షన్ అయిన పనులు ఎన్ని, ఎన్ని పూర్తయ్యాయని ,ఎన్ని పెండింగ్ లో ఉన్నవని అడిగి తెలుసుకున్నారు. మంజూరైనా పనులన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ప్రోగ్రెస్లో ఉన్న పనులను ఫైనల్ చేయాలని అన్నారు. గ్రామాలలోని సీసీ రోడ్లు, కాలువల పనుల పై పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలోని చిన్న చిన్న పనులు పెండింగ్ ఉన్నాయని కలెక్టర్కు అధికారులు వివరించారు. అడ్మినిస్ట్రేటివ్ పరిదిలో మంజూరైన పనులను ఫైనల్ చేయాలని సూచించారు. గ్రామాలలో పెండింగ్ పనులను పర్యవేక్షించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ ప్రగతి , పీ ఆర్ ఈఈ అంజనేయులు , రహీమ్, శ్రీనివాసులు , రాజేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు, సవరణను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ బీ ఎం సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 8, 2024 వరకు నిర్వహించనున్న ఫొటో ఓటరు జా బితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024ను సమర్థవంతంగా నిర్వహి ంచడం జరుగుతుందని, 18 సం.లు వయస్సుకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన ఓటర్ నమోదు, జాబితా సవరణలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచా రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే చర్యలు తీసుకోవడంతో పాటు దివ్యాంగులు, ట్రాన్సజెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి పొర పాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొం దించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపుపొందిన రాజకీయపార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రా లలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.



జిల్లా స్థాయి సంఘ సమావేశం

నారాయణపేటటౌన్ : జిల్లా పరిషత్ చైర్పర్సన్ కె. వనజ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన రెండవ స్టాండింగ్ కమిటీ (గ్రామీణ అభివృద్ధి), నాల్గవ స్టాండింగ్ కమిటీ (విద్య ,వైద్య సేవలు) సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ హరిత హారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను వర్షా బావ పరిస్థితులు ఉన్నందున నీటికి నీరు పోసి కాపాడు కోవాలని డీఆర్డీఏ పీడీని ఆదేశించారు. పరిశ్రమల శాఖ వారు మండల లేవల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, పరిశ్రమలు స్థాపించడానికి యువతను ప్రోత్సహించాలని, మి షన్ భగీరథ ఇంట్రా లో భాగంగా ఇంకా మిగిలి పోయిన ట్యాంకులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని, మధ్యాహ్నం జరిగిన నాలుగవ స్థాయి సంఘ సమావేశం విద్య, వైద్యం స్థాయి సం ఘానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ అధ్యక్షత వహి ంచారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్పర్సన్ మా ట్లాడుతూ కేజీబీవి, ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రమైన తాగునీరు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, విద్యార్థిని విద్యార్థులకు సరిపడ టాయిలెట్స్ ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఆరోగ్యశాఖ విషయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్స్ స్టాఫ్ సమయపాలన పాటించి రోగులకు సేవలు అందించాలని, ఓపిని పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు 100శాతం నిర్వహించాలని, పల్లె దవఖానాలో ఫర్నిచర్, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలలో మద్దూర్ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి , కో ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ గారు, మాగనూరు జెడ్పీటీసీ వెంకటయ్య జిల్లా పరిషత్ సీఈవో శైలజ జ్యోతి , జిల్లా అధికారులు పాల్గొన్నారు. మూడవ స్టాండింగ్ కమిటి (వ్యవసాయం) సమావేశం నకు జెడ్పీ వైస్ చైర్పర్సన్ గౌని సురేఖరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అలాగే స్త్రీ, శిశు సంక్షేమ ఐదవ స్థాయి సమావేశం నర్వ జెడ్పీటీసీ జ్యోతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నారాయణపేట జెడ్పీటీసీ, ఊట్కూర్ జెడ్పీటీసీ అశోక్ కుమార్ గౌడ్ , సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



లెనిన్ శత వర్ధంతి సభలు జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజు

అలంపూర్ : ఈ నెల 21న జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న లెనిన్ శత వర్ధంతి సభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం అలంపూర్ కేవీపీఎస్ కార్యాలయంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజు, మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ రష్యా దేశంలో లెనిన్ జార్ చక్రవర్తి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి విప్లవం విజయవంతం చేశారని, దోపిడీ, పేదరికం పోవాలని ప్రజలందరూ ఆత్మగౌరవంతో జీవించాలని, సమానత్వంతో కూడిన జీవితం కొనసాగించాలని 1917లో లెనిన్ నాయకత్వన రష్యా విప్లవం విజయవంతమైందని అన్నారు. సామ్రాజవాద దేశాలకు వ్యతిరేకంగా పోరాడి సోషలిస్టు సమాజాన్ని స్థాపించి అంతరాలు, దోపిడీ, కులం, మతం, ప్రాంతం వైశ్యామ్యాలు లేకుండా ప్రజలందరూ ఆర్థిక సమానత్వంతో జీవించాలని సమ సమాజ స్థాపనకు పోరాటం నిర్వహించాడని గుర్తు చేశారు.సమావేశంలో మండల కార్యదర్శి నరసింహ, నాయకులు నాగరాజు, పుల్లన్న పాల్గొన్నారు.



వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం : ఎంపీపీ

గట్టు : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడం కోసం గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందుకు పదో తరగతి విద్యార్థులు , వారి తల్లిదండ్రులతో ముఖాముఖి అనే చర్చ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా తప్పెట్ల మొర్సు, గొర్లఖాన్దొడ్డి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలోని సరైన సౌకర్యాలు లేక ఉపాధ్యాయులు తరగతి గదులు మూత్రశాలను లేక నానా ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని విద్యార్థులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. మరో రెండు నెలల్లో పదో తరగతి పరీక్షలు వస్తున్న సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు బదులుగా కనీసం విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరారు. అందుకుగాను తప్పెట్ల మరుసు గ్రామ ంలోని ఈ రెండు నెలలకు నలుగురు గ్రామస్తులు రూ.20 వేలతో బయోలాజికల్ సైన్స్ ఏర్పాటు చేస్తే ఇస్తామని వారు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థి , విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఎగ్జామినేషన్ కిట్ను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సర్పంచ్, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి లక్ష్యం తెలుసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో ప్రతి విద్యార్థి తను ప్రత్యేక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ఇప్పటి నుండే ప్రణాళికలు చేసుకోవడం ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. విద్యార్థులు 10వ తరగతిలో 10/10 పాయింట్ల సాధన దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి చాలా విషయాలు గమనించానని పేర్కొన్నారు. గట్టు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న పదవ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా తన వంతు కృషి చేస్తున్న అని తెలిపారు. విద్యార్థుల చదువులో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతిలో 10/10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు రూ. 5016/-నగదు పారితోషికం అందిస్తానని వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు తమ లక్ష్యాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల మొర్సు సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ , ఎంపీటీసీ బొజ్జయ్య ఐ సీపీఎస్ అధికారిణి లక్ష్మి, ఫౌండేషన్ ప్రతినిధి సదానంద ఆచారి, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ , యోగేశ్వర్, గ్రామ పెద్దలు గద్వాల్ తిమ్మప్ప గౌడు , చంటి గౌడు నర్సింహులు, డైరెక్టర్ తిమ్మప్ప , నర్సింలు గౌడ్ , ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు తిమ్మప్ప, లక్ష్మణ్, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



నేటినుంచి ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరం



నారాయణపేటటౌన్ : ఫొటో , ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటర్ నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపునకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఫిబ్రవరి 8, 2024 వరకు నిర్వహిం చనున్న ఫొటో, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2024ను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18 సం.లు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఓటరు తమ వివరాలు నమోదు చేసుకునే చర్యలు తీసుకోవడంతో పాటు దివ్యాంగులు, ట్రాన్స్జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియ మించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

సజావుగా ఎస్ఎంసీ ఎన్నికలను నిర్వహించాలి

- మండల విద్యాధికారికి వెంకటయ్య



ఊట్కూర్ : పాఠశాల యజమాన్య కమిటీ (ఎస్ ఎంసీ) ఎన్నికలను సజావుగా నిర్వహించాలని మండల విద్యాధికారి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మక్తల్ మండలంలోని వనైకుంట ప్రాథమిక పాఠశాల గుర్లపల్లి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా సందర్శించారు. ఆయా పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలైన 'జాలి ఫోనిక్స్, ఎఫ్.ఎల్.ఎస్-తొలి మెట్టు,' నిర్వహణ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, తగు సూచనలను చేశారు. తరగతి గదిలో విద్యార్థులతో చదివించారు. విద్యార్థులు మంచిగా చదవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచిగా-సూచిగా అందించాలని ఆదేశించారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున షెడ్యూల్ ప్రకారం తగు ఏర్పాట్లను చేసుకొని ఎన్నికలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ సునీత, రిటైర్డ్ ఉపాధ్యాయులు శంకర్, వనయ్కుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, గుర్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రామ్ గోపాల్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

గోకరామయ్య ఉత్సవాల్లో .. గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో గోకరామయ్యా ఉత్సవాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం రాయపురంలో నరసింహులు ఇంట్లో మార్లబీడులో వాసు ఇంట్లో విందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, రంగస్వామి,మల్దకల్, ప్రేమ్ రాజ్, లక్ష్మన్న, పరుశరాములు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి ఆహ్వానం



అలంపూర్ : అలంపూర్ పట్టణంలో ఈ నెల 23న నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలకు శుక్రవారం హైదరాబాదులోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నివా సంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట రామిరెడ్డి, ఎంపీ రాములును నేతాజీ సేవాసమితి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రసాద్, భరత్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రామయ్య శెట్టి, కౌన్సిలర్ ఇంతియాజ్ ఆలీ, నరేందర్ రెడ్డి, రఘురెడ్డి పాల్గొన్నారు.

20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో 20 శనివారం నుంచి , 21 తేదీలలో ఆదివారం రోజు వరకు రెండు రోజులు పాటు ఓటర్ నమోదుపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తహసీల్దార్ వరలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం బిఎల్ఓ అధికారులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 1,1, 2024 తేదీ వరకు 18 సంవత్సరాల వయసు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరూ బి ఎల్ ఓ అధికారికి అధికారికి దరఖాస్తు ఇచ్చి ఓటర్ నమోదు చేసుకోవాలని లేదా మీసేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని కోరారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల కేంద్రంతోపాటు పుల్గర్ చర్ల గ్రామంలో మా సంకల్ప వికసిత భారత్ యాత్ర లో భాగంగా ఎన్సిడి, టిబి ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. గ్రామాలల్లో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ క్షయ వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు కల్పించారు, కళాకారులు కళా ప్రదర్శన ద్వారా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణ యాదవ్, వైద్య సిబ్బంది , ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి కలిసిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ ఊట్కూర్



హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్ కు ఆయన నివాసం ప్రజాభవన్ లో మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మక్తల్ నియోజకవర్గం సమస్యలపై చర్చించి ఆయన దృష్టికి తీసిన వెళ్లారు. ఉప ముఖ్యమంత్రి సనుకులంగా స్పందించడం జరిగిందన్నారు.

రెవెన్యూ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన ప్రభుత్వ రెవెన్యూ డైరీ, రెవెన్యూ క్యాలండర్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు

నవతెలంగాణ - వెల్దండ

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం దైవసంకల్పంగా భావించాలని గౌడ సంక్షేమ సంఘం తాలుక ఉపాధ్యక్షుడు తిరుమన్ దాసు నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గట్టు తిరుపతయ్య గౌడ్ రూ.10 వేలు, బాదేపల్లి బాలరాజు గౌడ్ రూ.5 వేల చొప్పున నగదు ను అందజేశారు. ఆలయానికి విరాళం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఉడుతాల వెంకటయ్య గౌడ్, అయిల నాగేష్ గౌడ్, చిల్వేరు వెంకటయ్య గౌడ్, టీ.అశోక్ గౌడ్, గట్టు వెంకటయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

నాగరాజు గౌడ్‌కి రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ పదవి ఇవ్వాలి...





నవ తెలంగాణ- ఆత్మకూరు..,

ఆత్మకూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగేపాగా వంశీ డిమాండ్ చేశారు.. టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ అన్న గారికి రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగేపాగా వంశీ మరియు మక్తల్ నియోజకవర్గం ఏవైసీ సెక్రటరీ గడ్డం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గత 25 యేళ్ల గా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారు అని అన్నారు. భారత్ జోడో యాత్ర కృష్ణానది ప్రారంభమైన పాదయాత్ర మక్తల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలను సమీకరించి విజయవంతం చేశారని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరి గెలుపు కోసం అలుపెరుగకుండ శ్రమించి నియోజకవర్గ ప్రజలతో మమేకంగా ఉంటూ, ఆయా మండలాలలో పార్టీని విస్తరించి ఎమ్మెల్యే ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు.పార్టీకే సేవలు అందించిన అమరచింత కేశం నాగరాజు గౌడ్ రాష్ట్ర కేబినేట్ , రాష్ట్ర కార్పోరేషన్ పదవి ఇవ్వాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ప్రారంభం

సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య

నవతెలంగాణ-తలకొండపల్లి

ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులు సేంద్రియ వ్యవసాయం కొనసాగించాలని ప్రతి మనిషి కూడా ఆర్గానిక్ ఫుడ్ తినాలని సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ భగవాన్ రెడ్డి, యువ నాయకుడు ప్రదీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో నిర్వహించిన వినతి వేదం ఆయుర్వేదిక్ ప్రయివేటు ఆధ్వర్యంలో ఉచితంగా ఆరోగ్య శిబిరం సర్పంచ్ చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ భగవాన్‌రెడ్డి, యువ నాయకుడు ప్రదీప్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో యువ నాయకులు రవికిరణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య జంగయ్య, గోపాల్ గౌడ్, కృష్ణయ్య, మహేష్, శ్రీను, పరశు రాములు, మల్లయ్య, సాయి రెడ్డి, మహేష్, డాక్టర్ హెల్త్ అడ్వైజర్ అశోక్, డాక్టర్ జీఎన్ఎమ్ శ్రీలత,హెల్త్ అడ్వైజర్ మానస, ఆపరేటర్ వికేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య

నవతెలంగాణ-తలకొండపల్లి

పత్రిక రంగంలో నవతెలంగాణ దినపత్రిక ముందంజలో ఉందని సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ భగవాన్‌రెడ్డి, యువ నాయకుడు ప్రదీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌదర్‌పల్లిలోని గ్రామ పంచాయతీ అవరణంలో నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడంలో నవతెలంగాణ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య, యువ నాయకుడు రవికిరణ్ రెడ్డి, జంగయ్య, గోపాల్ గౌడ్, కృష్ణయ్య మహేష్, శ్రీను, పరశురాములు, మల్లయ్య, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలికల అభివృద్ధి చేపట్టాలి : కలెక్టర్

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్



బాల్య వివాహాలు నిర్మూలించి బాలిక అభివృద్ధి చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ శిశువు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ బాలిక దినోత్సవం భేటీ బచావో బేటి పడావో కార్యక్రమానికి ఎస్పి యోగేష్ గౌతమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 18 ఏళ్లు దాటాక వివాహం జరిపించేలా అవగాహన కల్పించాలన్నారు. తరచూ ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని తెలిపారు. నారాయణపేట, మక్తల్, మద్దూర్ లలో ఓపెన్ స్కూల్స్ నడుస్తున్నాయని తెలిపారు. సఖి లో 30 కేసులు నమోదు కాగా వాటినీ పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే పూజారిపై కేసులు తప్పవు అని అన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలన్నారు. షీ టీమ్ లు బాగానే పనిచేస్తున్నాయని బాలిక మండలి పై అవగాహనా చేయాలన్నారు. ప్రతి పెళ్లి మీ సేవ లో రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. సైక్రియాటిస్ట్ సైకాలజీ అవగాహన కల్పించాలన్నారు.కేసులను ఫాలో అప్ చేయాలి అన్నారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఆర్డిఓ రామచందర్, పోలీస్ అధికారులు, బి డబ్ల్యు వేణుగోపాల్ , సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఆర్వోగా సుభాష్ ఎంపిక

నవతెలంగాణ- వనపర్తి

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం లో ఖాళీ ఉన్న ఒక ఎ.పి.ఆర్. ఒ పోస్టు గా (ఔట్ సోర్సింగ్) సుభాష్ ను జిల్లా ఎంపిక కమిటీ శుక్రవారం నియమించింది. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, వనపర్తి లో ఎ.పిఆర్.ఒ (ఔట్ సోర్సింగ్) గా విధులు నిర్వహిస్తున్న మహమూద్ పాషా ఇటీవల తన వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేయగా ఏర్పడిన ఖాళీని శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ ద్వారా వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష నిర్వహించి అత్యధిక మార్కులు సంపాదించిన సుగురి సుభాష్ ను కొత్త ఎ.పి.ఆర్. ఒ (ఔట్ సోర్సింగ్)నియమితులు అయినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఖాళీ ఏర్పడిన ఒక ఎ.పి.ఆర్. ఒ పోస్టు కు జనవరి 4వ తేదీన పత్రిక ప్రకటన ద్వారా నోటిఫికేషన్ జారీ చేయగా 7 మంది అభ్యర్థులు జర్నలిజం పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకున్నారు. నేటి పరీక్షకు 6 మంది అభ్యర్థులు హాజరు కాగా అత్యధిక మార్కులు సుగురీ సుభాష్ తెచ్చుకొగ రెండవ స్థానంలో యాదగిరి ఉన్నారు. దీనితో జిల్లా ఎంపిక కమిటీ సుభాష్ ను ఎ.పి.ఆర్. ఒ గా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పడిన కమిటీ ప్యానల్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.పి. ఆర్. ఒ పి. సీతారాం, ఎంప్లాయ్ మెంట్ అధికారి మో.జానిపాష , సి.పి. ఒ వెంకటరమణ ఉన్నారు.

పోలీస్ స్టేషన్ రిసెప్షన్ అధికారులకు శిక్షణ

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్



ఎస్పి యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో ఉన్న రిసెప్షన్ పోలీస్ అధికారులకు ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్లో ఎస్పి సిఐ శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ రిసెప్షన్ అధికారులందరూ వృత్తి పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన,యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని, రిసెప్షన్ అధికారి పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల ఫిర్యాదులు సమాచారం కోసం సహాయం కోసం వచ్చేవారిని అందరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి వారి యొక్క ఫిర్యాదులను స్వీకరించాలని మరియు పోలీస్ స్టేషన్ కు వచ్చే అందరిని సమాన దృష్టితో, అందరికీ ఒకే రకమైన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సిఐ తెలిపారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన వారికి బాధితుల యొక్క సమస్యలను సహనంతో విని సహృదయంతో అర్థం చేసుకొని వారికి పరిష్కారం లభిస్తుందని, న్యాయం జరుగుతుందని వారి మనసులో భద్రతాభావం, విశ్వాసాన్ని పెంపొందిస్తూ ప్రజలందరికీ పోలీసు వ్యవస్థ పై నమ్మకం విశ్వాసం కలిగేలా చూడాలని తెలిపారు. రాతపూర్వక వచ్చిన ఫిర్యాదులను సూక్ష్మంగా చదివి ఫిర్యాదును పిటీషన్ మేనేజ్మెంట్ సిస్టం లో ఫిర్యాదులోని విషయాలను నమోదు చేయాలని తెలిపారు. ఫిర్యాదు తీవ్రతను బట్టి వెంటనే స్పందించి ఎస్హెచ్ఓ కు గాని, తన పై అధికారులకు కానీ ఇతర వర్టికల్ అధికారులకు కానీ తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రిసెప్షన్ వద్ద మరియు పరిసరాలలో వైయస్ సిస్టం ను పాటిస్తూ పరిశుభ్రంగా ఉండునట్లు, తను నిర్వహించే సిస్టం రికార్డ్స్ మరియు ఫైల్స్ క్రమ పద్ధతిలో నిర్దేశిత ప్రదేశంలో ఉండునట్లు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ టీమ్ శ్రీనివాసులు, రమేష్, శ్రీజ, కిరణ్ అన్ని పోలీస్ స్టేషన్ల రిసెప్షన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా డీఎన్అర్..

- యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి షైబాజ్

నవతెలంగాణ - ఊరుకొండ



బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజల కుటుంబాలకు ధ్యాప నిఖిల్ రెడ్డి (డీఎన్అర్)అండగా నిలబడుతున్నారని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి షైబాజ్ అన్నారు. శుక్రవారం ఊర్కొండ మండలంలోని ఊర్కొండ పేట గ్రామానికి చెందిన ఓర్సు పెద్దయ్య(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మరణించడం జరిగింది. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి షైబాజ్ ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి డిఎన్అర్ యువసేన పేరిట తక్షణ ఆర్థిక సహాయం 5వేలు అందజేశారు. ఈ నగదును కాంగ్రెస్ నాయకులు ఓర్సు పెద్దయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మండలంలోని మాధారం గ్రామానికి చెందిన బోయ మల్లేష్ (35) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్, కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 5వేల ఆర్థిక సాయం బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఖైసర్ మరియు కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, మండేలా అశోక్, సాజిద్, మన్సూర్, చంద్రయ్య, వహీద్, శ్రీను, అమీర్, ఆమెర్,ఆరిఫ్, మల్లేష్ షాకీర్, ఓర్సు జంగయ్య, శేఖర్, ఓర్సు పాండు, జహంగీర్, సాదిక్, ఖాజా మల్లేష్, మాసూమ్, కప్పెర జంగయ్య, కప్పెర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-యాచారం

యూటీఎఫ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, స్టిక్కర్ క్యాలెండర్‌ను తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి ఆ సంఘం నాయకులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం యాచారం మండల పరిధిలోని గున్ గల్ మోడల్ స్కూల్, యాచారం, నందివనపర్తి, కుర్మిద్ద, మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో యూటీఎఫ్ నాయకులు సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్ నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సీపీఎస్ రద్దుచేసి, ఎస్టీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు ఇవ్వాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ధర్మన్నగూడ సర్పంచ్ మండల బాషయ్య, ఎంఎస్ఓ పాండురంగారెడ్డి, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్, జిల్లా కౌన్సిలర్ మోతిలాల్, మల్లేష్, మోహన్, అనురాధ, యుటిఎఫ్ మండల కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యక్షుడు ధనరాజ్, గౌరవ అధ్యక్షుడు కే జంగయ్య, కోశాధికారి జంగయ్య, జిల్లా వివోటి కన్వీనర్ మండలం వెంకటేష్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ సభ్యులు టి యాదయ్య, కార్యదర్శి సంజయ్ కుమార్, మేడిపల్లి కాంప్లెక్స్ స్పోర్ట్స్ కన్వీనర్ రాథోడ్, కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సమస్యలను త్వరగా పూర్తి చేయండి : అడిషనల్ కలెక్టర్



పెబ్బేరు : పురపాలక సమీక్షలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీ సంచిత్ గగ్వర్ అధికారులను శుక్రవారం మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ స్టాఫ్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమం లో ఆన్ గోయింగ్ వర్క్ ల గురించి, వివిధ రకాల టాక్స్ కలెక్షన్ గురించి చర్చించారు. అలాగే వార్డుల వారిగ ఉన్న సమస్యలను గుర్తించి వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యక్రమం అనంతరం పట్టణం లో జరుతున్న రోడ్డు విస్తరణ పనులను కాలి నడకన తిరిగుతు పరిశీలించారు . త్వరలో జరిగే చౌడేశ్వరి దేవి జాతర కు సంబందించిన ముందస్తు పనులను త్వరగా ప్రారంబించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. పీజేపీ కాలువ వెంబడి శాశ్వత ఫెన్సింగ్ గురించి ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అనంతరం అక్కడే ఉన్న పట్టణ పకృతి వనం ను సందర్శించారు. సంత స్థలం కి సంబందించిన వివరాలను తహసీల్దార్ అడిషనల్ కలెక్టర్ కి వివరించారు. కంబాలపురం రోడ్డులో ఉన్న సెగ్రిగేషన్ స్థలాన్ని పరిశీలించి పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్ లు సువర్ణ వెంకటరాములు, గోపిబాబు ,మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లక్ష్మి, , మున్సిపల్ రమేష్ నాయుడు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణు- ఇటిక్యాల

షేక్ పల్లి గ్రామానికి చెందిన ధర్మవరం బీచుపల్లి (85) శుక్రవారం మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి ఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మి భర్త, నీలి శ్రీనివాసులు, ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ధర్మవరం సర్పంచ్ మధునాయుడు, కాంగ్రెస్ నాయకులు షేకపల్లి యువరాజు, కురువనారాయణ, పూల మద్దిలేటి, బలరాముడు, తిమ్మాపూర్, చిన్నకృష్ణప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాలతోనే మనసికోల్లాసాం



నవ తెలంగాణ- ఊట్కూర్

క్రీడాలు మనసిక ఉల్లాసానిస్తా యని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తకోట కార్తీక్ రెడ్డి , స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డిఅన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని చెక్ పోస్ట్ సమీపంలో ఏర్పాటుచేసిన యు సి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడాలో యువకులు, గెలుపు ఓటమితో సమాజంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మణెమ్మ కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహమాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి,ఊట్కూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగం, కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి జనార్దన్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి ,మోహన్ రెడ్డి ,చందాపురం రవికుమార్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు జలాల్, అర్పత్ పగిడి మారి బస్వరాజ్ గౌడ్, సత్యనారాయణ గౌడ్ ,నాగేష్ గౌడ్ ,మొహమ్మద్ హుస్సేన్ ,ప్రశాంత్ ,కుర్షిద్, సాహబ్ భీమాకవి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పంతం పల్లెకు బస్సు సౌకర్యం కల్పించండి



గట్టు : మండలం అంతఃపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్మన్ సరితమ్మ , జోగులాంబ గద్వాల డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంతంపల్లి ఆంజనేయులు, ఇందువాసి నర్సింహులు, లక్ష్మన్న, వీరేష్ , తదితరులు పాల్గొన్నారు

రామనామస్మరణతో మారుమ్రోగిన మాచన్పల్లి

నవతెలంగాణ-షాబాద్

శ్రీరామ జన్మభూమిలో భవ్య రామమందిరం నిర్మాణం భారతదేశ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుందని మాచన్పల్లి సర్పంచ్ మహేందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కూతురు మహేందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచన్పల్లి గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 22న బాలరాముని విగ్రహప్రతిష్ట సందర్భంగా దేశంలో ప్రతి ఇంటికి అయోధ్య క్షేత్ర ట్రస్ట్ ద్వారా అక్షింతలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట తరువాత అక్షింతలు తలపై వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మహేందర్, సత్యం, రామస్వామి, రామచంద్రయ్య, గిరీష్, రాములు, శ్రీశైలం, రాజు, నవీన్, శ్రీను, నరేష్, చందు, విష్ణు, సుమన్, సంతోష్, నవీన్, నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ - గట్టు

మండలం పరిధిలోని బస్వపురం గ్రామంలో గోకర్ సాహెబ్ ఉర్సు సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్‌ను మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు ప్రారంభించారు.అనంతరం గ్రామస్తులు బాసు హనుమంతు నాయుడుని ఘనంగా శాలువా బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

